# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A), KAKINADA

# BA SPECIAL TELUGU

# 2ND SEMESTER

# PAPER :3

# PRACHINA KAVITA PARICHAYAM

# 1. కవి పరిచయం

బెజ్జమహాదేవి కథ

(బసవపురాణం - తృతీయాశ్వాసం-651 నుండి 730 ద్విపద పాదాలు)

-పాల్కురికి సోమన

జ.బెజ్జమహాదేవి కథ పాల్కురికి సోమన రచించిన నవ పురాణం తృతీయాశ్వాసంలోనిది. వీరశైవమత ప్రచారానికి రచనలు చేసిన వారిలో అత్యంత ప్రతిభావంతుడు సోమన. అతని తల్లిదండ్రులు క్రియాదేవి, విష్ణురామిదేవుడు. క్రీ.శ. 1160లో వరంగల్లు జిల్లా పాల్కురికి గ్రామంలో ఆయన జన్మించాడు.

పాల్కురికి సోమన అష్టభాషా విశారదుడు. వేద వేదాంగ పారంగతుడు. ద్విపద ఛందస్సులో బసవ పురాణం, పండితారాధ్య చరిత్రలు రచించిన తొలి తెలుగు ద్విపద కవి. ద్విపదలో ప్రాసయతిని ప్రయోగించిన విశిష్టకవి. అల్పాక్షరాల్లో అనల్పార్థ రచన చేసిన ప్రతిభావంతుడు. తెలుగు సాహిత్యంలో ప్రక్రియావైవిధ్యంలో శతకం, ఉదాహరణ కావ్యం, రగడ, గద్య వంటి ప్రక్రియలకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు సోమన, బహుగ్రంథకర్త. తెలుగులో తొలిశతకమైన వృషాధిపశతకాన్ని 'సలక్షణంగా 'బసవా! బసవా! వృషాధిప! మకుటంతో 108 చంపక, ఉత్పలమాలల్లో రచించి తొలి శతకకారుడిగా ప్రసిద్ధుడయ్యాడు. బసవేశ్వరోదాహరణ కావ్యాన్ని తొలిసారిగా తెలుగు సంస్కృతభాషల్లో రచించాడు.

బసవపురాణ విశిష్టత: వీరశైవమతోద్ధారకుడైన బసవేశ్వరుడు (క్రీ.శ.1160)

వీరశైవకవి. ఆయన రచనలు కన్నడ సాహిత్యంలో ఉపనిషత్తుల్లా భావింపబడుతున్నాయి. ఆయన రచనల్లో జాతి భేదంలేని సమాజాన్ని

ప్రతిపాదించాడు. స్త్రీ పురుష సమానత్వాన్ని, శారీరక శ్రమ ప్రాధాన్యాన్ని ఆయన రచనల్లో వర్ణించాడు. పాల్కురికి సోమన బసవేశ్వరుని జీవిత విశేషాలను ఆయన సమకాలికులైన బెజ్జమహాదేవి, సిరియాకుడు, గొడగూచి, ముగ్ధ సంగయ్య, మడివాలు మాచయ్య, శివనాగమయ్య వంటి 7 మంది వీరశైవ భక్తుల కథలను బసవ పురాణంలో వర్ణించాడు. బసవ పురాణంలో "తేట తెనుగున ద్విపద రచింత/ప్రాసమైనను యతిపై వడియైన/బేసిగాని లిపి యాదిప్రాస నియతి/తప్పకుండగ ద్విపదలు రచియంతు /నొప్పద ద్విపద కావ్యోక్తినావలద" అంటూ బసవ పురాణంలో ద్విపదను గూర్చి చెప్పాడు. తొలి ద్విపద కావ్యకర్త పాల్కురి సోమన ద్విపదలో ప్రాసయతిని ప్రయోగించాడు. సోమన తర్వాత వచ్చిన లక్షణ గ్రంథాల్లో ద్విపద ప్రాసయతి చెల్లదని పేర్కొన్నారు. సోమన వీరశైవమత ప్రచారం కోసం జానుతెనుగులో రచించాడు. 'తేట తెనుగు మాటలు తిన్నని సూక్తులు' జాను తెలుగు అని సోమన అభిప్రాయం. అయినా ఆయన కావ్యాల్లో సమాస భూయిష్టమైన సంస్కృత పదాలే ఎక్కువ కనిపిస్తాయి.వినవపురాణం దక్షిప్రధానమైన కావ్యం వీరశ్రమంలో భక్తికి ప్రాధాన్యం వీర స స్వమతాభిమానం, పరమతర్వేషం రెండూ ఎక్కువే అసవేశ్వరుని అవతారవుడుశుడి చెప్పటమే ఐవీ పురాణధ్యేయం. “జనవన్నీపై భక్తి ఉంటే దేవునిపై భక్తి ఉన్నట్లే శాసపురాణంలో శక్తివీరం ప్రధాన రసం బసవన్నను రూపుదాల్చిన శివభక్తి స్వరూపుడిగా వర్ణించాడు.బసవ పురాణాన్ని సోమన ఏడు అశ్వాసాలుగా విభజించాడు. ప్రథమాశ్వాసంలో సందీశ్వరుడు బసవేశ్వరుడిగా భువిపై అవతరించిన విధానాన్ని వర్ణించాడు. అతడు ఉపనయనాన్ని తిరస్కరించి వీరశైవదీక్ష తీసుకొని పెళ్ళిచేసుకున్నాడు. తర్వాత సంగమేశ్వరుం శరణు కోరుట వంటి విషయాలు

ఇందులో వివరించాడు.ద్వితీయాశ్వాసంలో బసవేశ్వరుడు బిజ్జలుడనే రాజు దగ్గర దండనాయకుడిగా చేరాడు. కళ్యాణకటకంలో బసవేశ్వరుని శివాచార నిరతిని వర్ణించాడు. చెన్నలనవడు బసవేశ్వరుడి రాధించుట. బసవేశ్వరుని మహిమల ప్రదర్శనను వివరించాడు.శృతీయాశ్వాసంలో జంగమ భక్తుడికి బసవేశ్వరుడు తన భార్య చీరవిప్పించుల సంగయ్య అనే ముగ్ధభక్తుని చరిత్ర చెన్నబసవనికి చెప్పుట వంటి విషయాలు పేర్కొన్నాడు చతుర్థాశ్వాసం ఇందులో పెద్దది, మడివాలు మాచయ్య బసవేశ్వరుని శివునిగా భావించుం గొప్ప శివభక్తుల చరిత్రలు దృష్టాంతాలుగా వర్ణించాడు. పంచమాశ్వాసంలో బసవేశ్వరం: సమకాలికుడైన కిన్నెర బ్రహ్మయ్య చరిత్రను వివరించాడు.చేత నో తండా చేసి గుంషష్ఠాశ్వాసంలో ఏకాంత రామయ్య చరిత్ర, ఆయన జైనులతో వాదించి తన శిరస్సును భేదించి మహిమను ప్రదర్శించాడు. 'సప్తమాశ్వాసంలో అంత్యజుడైన శివనాగుమయ్య ఈ అతడి మహిమలు పేర్కొన్నాడు. బిజ్జలుడు అకారణంగా శివభక్తుల కళ్లు పీకించాడు. బసవేశ్వరుడు కోపంతో కళ్యాణకటకాన్ని శపించి సంగమేశ్వరానికి వెళ్ళి లింగైక్యం చెందాడ జగదేవాదులు బిజ్జలుని వధించారు. ఆ తర్వాత ఆ రాజు సంతతి, రాజ్యం నాశనమైంది ఇది బసవ పురాణంలో ఇతివృత్తం.

...........

*3. పాఠ్యభాగ సారాంశం

బెజ్జమహాదేవి నిరంతరం శివుని ధ్యానించే ముగ్ధ భక్తురాలు. ఒక రోజు మనస్సులో వింత ఆలోచన వచ్చింది. "శివునికి బంధువులూ, సేవకులూ ఉన్నారు. కాని తల్లి లేకుండుట వింతగా ఉంది? తల్లి లేకుండా ఎలా పుట్టాడు?అనవలకు అందడ మండా ముల్లోకాలుప్రభుపైన శివునికి తల్లి మరణించిందా ? తల్లి లేనందున తాను ఎన్నో

బాధలు అనుభవించింది. తల్లిలేని బాధ తనకు బాగా తెలుసు. తల్లి ఉంటే శివుని తపస్సు చేయనివ్వడు? తల్లి ఉంటే తలవెంట్రులకు నూనె పూసి దువ్వి చిక్కు తీసిసేది. పాములను ధరించనివ్వదు. విషం మింగనివ్వదు. ఆకలి గుర్తించి పాలుతాపేది. అన్నాన్ని వేళకు పెట్టేది. శివునికి తల్లి ఉంటే. ఇంకా ఎంత గొప్ప వాడయ్యేవాడో గదా! పెళ్ళి పేరంటాలప్పుడు తల్లి లేని లోటు భరింపరానిది, కనుక శివునికి తానే తల్లియై సంరక్షించాలనుకుటుంది. పరిపూర్ణ వాత్సల్యంతో పెంచే స్త్రీయే తల్లి అవుతుంది" అని ఆలోచించి బెజ్జమహాదేవి తానే తల్లియై శివుని చేరదీసి సంరక్షింపసాగింది.బాలుడైన శివుని బెజ్జమహాదేవి తన తొడలపై కూర్చోబెట్టి తలంటు స్నానం చేయించింది. ఆత్మీయంగా శరీర అవయవాలన్నీ తడిపి రుద్ది రుద్ది స్నానం చేయించేది. బాలుడైన శివుడు పొడవు పెరగాలన్న తపనతో స్నానం చేయించే సమయంలో కాళ్ళు చేతులు సాగదీసేది. వెక్కిళ్ళు పెట్టేప్పుడు భయాన్ని పోగొట్టేందుకు వీపుపైన చరిచేది. నోట్లోకి నీళ్లు జారకుండా చేయి అడ్డంపెట్టి పొట్టను అదుముతుండేది. పసుపు పూసి స్నానం చేయించి కళ్లు, చెవులు ఊది వాటిలో నీటిని వెలికి లాగేది. స్నానానంతరం పరిచర్యలు చేసి సాంబ్రాణి పొగవేసి, శివునికి బొట్టు పెట్టేది. పిడకల బూడిదను నొసటిపై పూసి శివుడిని. గుండెలకు హత్తుకొని మూడు కళ్ళకు కాటుక పూసి అలంకరించేది.బాలుడి రూపంలో ఉన్న శివుడికి మాతృత్వపు మమకారంతో చనుబాలిచ్చేది. వెన్న పెట్టేది. పాలు తాగకపోతే చెక్కిలి గిల్లి ఏడిపించి నోట్లో పాలు పోసేది. ఉగ్గుపోసేది. శివుని పొగుడుతూ, ఏడిపిస్తూ, నవ్విస్తూ, బుజ్జగిస్తూ ముద్దు పెట్టుకొంటూ మురిపెంగా "వీరెవ్వరయ్యా! అంటూ బెజ్జమహాదేవి శివుని హత్తు కొనేది. తన పొట్ట మీద పడుకోబెట్టుకొని జోకొట్టేది. ఈవిధంగా శివుణ్ణి తన కుమారుడిగా భావించి శైశవోపచరాలు, పరిచర్యలు చేసేది.

ఆమె – నిశ్చల ముగ్ధ భక్తిని శివుడు మెచ్చుకొని ఆమె చేసే ఉపచారాలను ప్రేమతో స్వీకరించేవాడు భక్త సులభుడైన శివుడు. భక్తుడు తనను ఏ రూపంలో భావిస్తే ఆ రూపాన్ని ధరించి భక్తుని అనుగ్రహించేవాడు. ఈ పరిచర్యలతో కొన్ని రోజులు గడిచాక శివుడు ఆమెను అనుగ్రహించాలనుకున్నాడు. ఆమె ప్రేమను పరీక్షించదలచి చిన్న బిడ్డ చేష్ట వచ్చినట్లు పడి పోయాడు. పాలు తాగడం, వెన్న తినడం మానేసిన బిడ్డను చూసి బెజ్జమహాదేవి భయంతో కంపించి పోయింది. “ఓ తండ్రీ! చనుబాలు ఎందుకు తాగవు? చలనం లేకుండా పడి ఉ న్న నిన్ను చూసి నేనెట్లు ఓర్చుకోగలను?” అని ఆవేదనతో నాకు నీవు తప్పవేరే సంతానంలేదు.

మెగదా! లేక లేక కలిగిన బిడ్డను నేనెట్లు వదులుకోగలను? నా కాళ్లు నేలపై నిలుచుటలేదు. పలకవెందుకు? నీకు అజీర్తి రోగమా! కంఠసర్పిజాధ్యమా? అంగిలి రోగమా? ఈ రోగాలకు మందుమాకులేవీ తెలియనిదాన్ని” అంటూ దుఃఖించింది. జబ్బు పడిన బిడ్డను చూసి మాటిమాటికి శరీర ఉష్ణోగ్రతను పరీక్షిస్తూ పొరలిపొరలి విలపించేది. ఇరుగు పొరుగు, ‘పిల్లవాడికి అంగిటిముల్లు సోకిందని సానుభూతి మాటలు పలుకుతుండగా దుఃఖసముద్రంలో మునిగింది. భక్తుల కోసం శివుడు పడిన బాధలను గుర్తు చేస్తూ “ఒడయనంబి కోసం కుంటి తనానికి పోయినపుడు ఆకలికి తినేందుకు అక్కడ ఏమీ దొరకలేదుగదా! కుమ్మరి గుండయ్య నాద్యానికి అనువుగా నాట్యం చేసినపుడు, చేరవు చక్రవర్తి వాద్యానికి తగినట్లు అడినప్పుడు కూడా తిండి దొరక్క అలిగి పోతివిగదా! అని అర్ద్రతతో ప్రశ్నించింది? ఇట్టి వ్యర్థమైన ఆటలతో కడుపునిండదని గ్రహించారు. వెంటనే పిట్టవ్వ దగ్గరకు పోయి పిండిని అరగించారు. సామవేదల వారింట చచ్చిన ఆవు పెయ్యదూడవు. వండి వడ్డించగా తింటివి. తర్వాత కరికాళవ్వ ఇంట్లో తనివి తీరా మామిడి పళ్లు తిన్నాపు చెన్నయ్య

యింట పులియంబకళం ఇష్టంతో జుర్రుకొంటివి. చిరుతొండనంబి యింట అతని కొడుకు మాంసంతో విందారగించితివి, నీ భక్తులైన నిమ్మవ్వ, చోడవ్వ యిళ్లలో తిన్నావు అంతటితో ఆగక ఆశతో చౌడయ్య చేతి ముద్దలు మెక్కావు. బిడ్డా! ఈ విధంగా అమితమైన తిండ్లు తినుటెందుకు? బాధపడుటెందుకు? నన్ను అపకీర్తి పాలు సేయుటెందుకు? నీకు సక్రమంగా ఆహారం వేళకు పెడుతున్నానుకదా! నేను పెట్టేతిండి చాలక ఇతరుల దగ్గర తినుటెందుకు? నీవంటి మంకు బిడ్డడు, నావంటి ప్రేమగల తల్లిలేదని లోకులు పలుకు మాటలను ఇప్పుడు నిరూపించావు. భూతభవిష్యాలలో ముల్లోకాల్లో నావంటి తల్లి ఉండదు. నిన్ను ప్రాణసమానంగా పెంచుతున్నాను. నేను పెట్టినట్లు నీవు తిని ఉంటే ఈ రోగం వచ్చేదికాదు. వట్టిమాటలవల్ల రోగం పోదుగదా! నీ మూర్ఖత్వంవల్ల ఇట్టి కష్టం కలిగింది. ఇక నాకు చావే శరణ్యం అంటూ విలపిస్తూ బెజ్జమహాదేవి తన తల పగులగొట్టుకో బోతుండగా "శివుడామెకు ప్రత్యక్షమై నీకిష్టమైన వరం కోరుకొమ్మన్నాడు. అనుగ్రహిస్తానన్నాడు. అందుకామె కుమారా! "నాకు ఎట్టి కోరికలు లేవు. లోట్లుకూడా లేవు. నీవు ఆరోగ్యంతో శాశ్వత సుఖంతో ఉండుటే నాకు చాలు. 'కన్న ప్రేమకంటే పెంచిన ప్రేమ గొప్పది కదా! అందువల్ల నిన్ను కళ్లారా చూస్తూ ఇక్కడ ఉండుటే నా కోరిక" అని పలికింది. ఆ మాటలు విన్న శివుడామెను చిరునవ్వుతో కౌగిలించుకొని "నీవు మూడులోకాలలోకెల్లా అమ్మలగన్న అమ్మవు. నాకు మాత్రమే తల్లివి. నీవంటి ప్రేమగల తల్లి ఉండగా నాకు రోగ మెట్లుసిద్ధిస్తుంది?" అని పలుకుతూ శివుడామెకు నిత్యత్వాన్ని ప్రసాదించాడు. సాక్షాత్తు శివుడికే అమ్మయై ఆదరించిన బెజ్జమహాదేవికి అమ్మవ్వ అనే పేరు వచ్చింది.

...........

. మవాదని బాల్యోపచారాలతో ఉపుని పెంచిన విధానాన్ని వివరించండి..

(లేదా)

బాలశివుడు రోగగ్రస్తుడైనప్పుడు బెజ్జమహాదేవి విలపించిన తీరును వర్ణించండి.

జవాబు: పాల్కురికి సోమన బెజ్జమహాదేవిని గొప్ప శివభక్తురాలిగా, మాతృమూర్తిగా తీర్చిదిద్దాడు. బెజ్జమహాదేవి శివుడికి తల్లిలేందున చెడు అలవాట్లకులోనై కష్టాలు పడుతున్నాడు.. గ్రహించింది. తల్లి లేక పోయినా ఇంత గొప్పవాడైన శివునకు, తల్లి ఉంటే వంక గొప్పవాడయ్యేవాడోనని భావించి బెజ్జమహాదేవి శివునికి తాను తల్లియై పెంచసాగింది పసిబాలుడిగా ఉన్న శివునికి బాల్యోపచారాలన్నీ బాధ్యతగా నిర్వహించింది. తన తొడలపై కూర్చుండబెట్టుకొని తలంటి స్నానం చేయించే సందర్భంలో ముక్కొత్తుఁజెక్కొత్తుముక్కన్ను బలుము బెరుఁగంగవలెనని తరుణి విద్వదంగం జరణము అక్కరములుఁ జాఁగంగఁ దిగుచు- బెజ్జమహాదేవి స్నానం చేయించి నక్కొత్తుంగడుపొత్తునటవీఁపునివురుఁతర్వాత శివుడికి ముక్కు చెవులను ఒత్తి శుభ్రపరచేది. తొందరగా పెరిగి పెద్ద కావాలన తపనతో కాళ్లు, చేతులను సాగదీసేది. స్నానం సందర్భంగా నోట్లో నీరు పోతుండవు అనుమానంతో పొట్ట అదిమేది. సాంబ్రాణి పొగ వేసి దృష్టి దోష పరిహారానికి బొం పెట్టేది. శివుడి మూడు కళ్లలో కాటుక పెట్టి ఇంత కన్నులవుతాయని సంతోషపడేది. బా శివునిపై పక్షులు ఎగురనీయకుండా జాగ్రత్త తీసుకొనేది. బాల శివునికి తన చనుబాలనిచ్చేది వెన్న ముద్దలు పెట్టేది. పాలు తాగేటప్పుడు చెవులు గిల్లి ఏడిపించి నోట్లో పాలుపోసే ఉగ్గుపెట్టి సాకేది. బాలశివుని పెంపకమే లోకంలో ఆమె కాలం గడిపేది. బాలుణ్ణి కొంచె

సేపు ప్రశంసించేది. కాసేపు ఏడ్పించేది. కొంత సేపు నవ్వించేది. బుజ్జగించి ముద్దుం పెట్టుకొనేది. బాల శివుడే తన సర్వస్వంగా భావించి కంటికి రెప్పలా కాపాడుతుంది. భక్తుల ఏ రీతిగా తనను భావిస్తే పరమ శివుడు ఆ రీతిగా వారిని అనుగ్రహిస్తాడని వేదాల్లో చెప్పబడిం బెజ్జమహాదేవి అభిష్టానికి అనుగుణంగా పరమశివుడు బాలుడిగా మారి ఆమె పరిచర్యలుచర్యలు

77

స్వీకరించేవారు ఆమె విశ్చల ముగ్ధ భక్తిని మెచ్చుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత ఆమెను అనుగ్రహించడంచి ఆమె భక్తికి పరీక్ష పెట్టారు. శివుడామెను పరీక్షించదలిచి రోగగ నటించారు. చిన్న బిడ్డ చేష్ట అబ్బు వచ్చినట్లు ఏడి ఉన్నాడు. పాలు త్రాగలేదు. వెన్న తినలేదు. బాలుడి స్థితి చూసి బెజ్జమహాదేవి భయంతో ఆందోళన పడింది. బాలకివుడితో ఓ తండ్రీ ! నీ వెందుకు చనుబాలు త్రాగ లేదు. స్తబ్ధంగా పడి ఉంటే నేను భరించలేను. నీవు తప్ప నాకు వేరే సంతానం లేదు. కన్న మమకారం కంటే పెంచిన మమకారం గొప్పది. అబ్బుతో నేను కుమిలిపోతున్నాను. నాకు బదులు చెప్పవెందుకు? నీకు వచ్చిన జబ్బు అజీర్తి రోగమా? కంఠసర్పియా? లేక అంగిటి ముల్లు రోగమా? నాకు ఈ వ్యాధులకు మందులు తెలియవుగదా! బెజ్జ మహాదేవి తన కుమారుడి రోగపు స్థితికి దుఃఖంతో అలమటిస్తుంది. మాటి మాటికి బాల శివుని దేహాన్ని స్పృశిస్తూ జ్వరాన్ని పరీక్షించేది. ఇరుగు పొరుగు వారు వచ్చి చూసి అది అంగిది ముల్లు జబ్బు అని సానుభూతి వాక్యాలు పలికారు.బెజ్జ మహాదేవి తన కుమారుడైన బాలశివుడితో నీ పవిత్ర చరిత్రలు, విచిత్ర లీలలు నాకు తెలియదనుకొంటివా? నీవు ఒడయనంబి అనే భక్తుడి కోరిక మేరకు కుంటినతనాన్ని వేసేందుకు సైతం వెనుకాడలేదు. అక్కడ నీకు తినేందుకు ఏమీ దొరకలేదు. చేరమ

చక్రవర్తి అనే భక్తుడి దగ్గర నాట్యమాడి అలసిపోయినా అక్కడ కూడా తినేందుకు ఏమీ దొరక్క పిట్టవ్వ అనే భక్తురాలి దగ్గరకు వెళ్లి పిండిని తింటివిగదా! సామవేదుల వారింట చచ్చిన ఆవు దూడను కోసి వండి వడ్డించగా వెనకాడకుండా తింటివి గదా! కరికాళవ్వ యింట మామిడి పళ్ళు తిన్నావు. చెన్నయ్య యింట పులిఅంబకళం ఆప్యాయంగా తాగితివి. చిరుతొండనంబి ఇంట అతడి కుమారుడి మాంసాన్ని కోరి భుజించావు. నిమ్మవ్వ, చోడవ్వ అనే భక్తుల ఇళ్లలో ఆప్యాయంగా తిన్నావు. ఈ విధంగా అపరిమితంగా అడ్డమైన తిండ్లు తింటే జబ్బు రాదా? అని అధిక్షేపాత్మకంగా పలికింది.శివుడు భక్తులందరి యింట కోరి భుజించి వారందరికీ ముక్తిని ప్రసాదించాడని. ద్రావిడ శివపురాణాలు పేర్కొన్నాయి. బెజ్జమహాదేవి ఆ భక్తులందరినీ స్మరించి తన భక్తి ప్రపత్తిని చాటుకొంది బెజ్జమహాదేవి ఆందోళన తగ్గక శివుడితో "కుమారా! నేను నీకు సరైన ఆహారాన్ని సక్రమంగా పెట్టుతుంటినిగదా ! అయినా నీవు ఇతరులను అడిగి తినుటెందుకు ? నేను పెట్టిడి ఆహారం నీకు సరి పోవుట లేదా ? అని ప్రశ్నించింది. ఈ సందర్భంలో బెజ్జ మహాదేవి మాతృత్వపు మమకారాన్ని చాటుకొంది. ముల్లోకాల్లో నా వంటి తల్లి నీ వంటి కొడుకు లేరని లోకులు గుస గుస లాడుకుంటున్నారు. నీ వంటి 'మంకు బిడ్డ' నా వంటి ప్రేమగల తల్లి లేరని లోకులు పలికే పలుకులను నిజమని నిరూపించావని

78

కొట్టుకోబోయింది. కు సాక్షానిక సత్యంపై ఉండమని కోరంది. శిరిదుకు ఆర్మున్న తల ప్రసారంచారు.

విశేషాలను వినగందండి.

. జనన పురాణాన్ని రచించిన తెలుగు ప్రజాకవి ఆయన కరస్కృత ద్విపద ఛందస్సు, విశిష్టత, 2 తాను తిరుగు ప్రయోగం 3పాత్ర చిత్రణ మొదలైన వాటిని పరశీలిద్దాం. 1. దేశీయమైన వసట్ భండన్ను: అప్పటి సమాజంలో స్త్రీలు కయ్యం కలపాడే పాటల్లో తరువోజ ఛందం ఉందని గ్రహించాదు. తరుచోబలో ప్రాస ఉంటుంది దాన్ని యథాధాకరంగా గ్రహిస్తే మార్గదందంలా ఉంటుందక్క ధాత తరువోజ పదాన్ని రెండు భాగాలుగా విభజించి దానికి ద్విపద అనే పేరు పెట్టాడు."ఉరు తరగద్య పద్యోక్తులకంటే సరసమై పరగిన నందెనుంగు కూర్చెద ద్విపదలు గోర్కివార తెలుగు మాటలనవలదు పేదముల కొలదియ కాంజూడుడి నెట్టు లసిన ....సరసమైన జాను తెనుగులో ద్విపద ఛందస్సులో రచిస్తానని చెప్పాడు. మాటలను తేలికగా చూడరాదు. వేదాలతో సమానాలని స్పష్టంగా పేర్కొన్నాడు."అల్పాక్షరములననల్పార్థ రచనకల్పించుటయ కాదె కవి వివేకంబు" – అని అల్పాక్షరాల్లో అసల్పార్థరచన వివేకానికి నిదర్శనమని తన రచనా లక్ష్యాన్ని చెప్పాడు. ఈ విషయాన్ని తదనంతరం వంటి వారు పాటించారు. ద్విపదలో ప్రాసయతిని పాటించి సమర్థించాడు.అప్పటి సాంఘికారరాల నియంతృత్వం నుండి బయట పడేందుకు మ వీరశైన మతాన్ని అనుసరించాడు. కన్నడ దేశంలో వీరకైనమతాన్ని ప్రభోధించిన ప్రభావానికి లోనయ్యాడు. జనపేశ్వరుడు జనసామాన్యానికి ప్రబోధించిన పండితారాధ్యుడు పండితులను తన వాదనతో ఓడించిన పద్ధతిని జోడించి బసవేశ్వరుని చరిత్రతోపాటు శివభక్తుల గాకులను కలిపి

ఏడు ఆశ్వాసాల ద్విపద కా రచించాడు. ఇందులో తమిళదేశంలో విశేష వ్యాప్తి పొందిన అత్త కథలను కూడా స్వీకరించాడు. ఈ విధంగా పాల్కురికి సోమన దక్షిణ దేశచరిత్ర.

………………

**ప్రహ్లాద చరిత్రము**

**(పోతన భాగవతము – సప్తమస్కంధం 115 నుండి 185 పద్యాల వరకు)**

**8. 8. 1400-155 )**

**కవి పరిచయం**

'ప్రహ్లాద చరిత్రము' అనే పాఠ్యభాగం మహాకవి పోతన రచించిన శ్రీమదాంధ్ర గవతం సప్తమస్కంధంలోనిది. శ్రీనాథుని సమకాలికుల్లో అగ్రగణ్యుడైన మహాకవి పోతన, యన కాలాన్ని (క్రీ.శ. 1420 – 1480) 15వ శతాబ్దిగా సాహితీ చరిత్రకారులు ర్ధారించారు. ఆయన జన్మ స్థలాన్ని గూర్చి వివాదం ఉంది. ఆయన జన్మస్థలం ఓరుగల్లు మీపంలోని 'బమ్మెర' అని కొందరు, కడప మండలంలో 'ఒంటిమిట్ట' అని మరి కొందరు. ప్పారు. ఓరుగల్లు సమీపంలోని 'బమ్మెర' ఆయన నివాసస్థానంగా నిర్ధారించారు.సహజ పాండిత్య విలసితుడైన పోతన భక్తిపారమ్యతతో భాగవతంలో ఎనిమిది. రచించాడు. (1, 2, 3, 4, 7, 8, 9, 10), 5వ స్కంధాన్ని బొప్పరాజు గయ, 6వ స్కంధాన్ని ఏర్చూరి సింగన 11, 12 స్కంధాలను వెలిగందుల నారయ జాలరని ప్రచారంలో ఉంది.పోతన ఇతర రచనలు, పోతన వీరభద్ర విజయం, భోగినీ దండకం, నారాయణ ణకం, పోతన భాగవతాన్ని శ్రీరామచంద్రుని అనుగ్రహంతో

రచించానని"పలికెడిది భాగవతమట పలికించు విభుండు రామభద్రుండట. నే పలికిన భవహరమగునట పలికెద, వేరొందుగాథఁ బలుకగనేలా?"అని సవినయంగా చెప్పుకున్నాడు. తన అదృష్టంవల్ల నన్నయ తిక్కనాది కవులు వత రచనను స్పృశించలేదని భాగవత రచన తన సుకృత ఫలవని ఆహ్లాదంగా కున్నాడు. భాగవతంలో ప్రహ్లాదచరిత్ర, రుక్మిణీకళ్యాణం, గజేంద్రమోక్షం వంటివి సిద్ధఘట్టాలు.పోతన కవితారీతులు: ప్రతిభ, వ్యుత్పన్నత, అభ్యాసం సమపాళ్లలో ఉన్న మహాకవి.గృతులయ్యె యెడలస్ అని సగర్వంగా చెప్పుకొన్నాడు. కావ్యాన్ని నరాంకితం చే నిరసించాడు. "బాలరసాలసాల నవపల్లవ కోమల కావ్య కన్యకస్ కూళలకిచ్చి యప్పడుపు భుజించుటకంటె నత్యవుల్ / పోలికులైననేమి? గహనాంతర కందమూలకొట్టాలికులైననేమి? నిజదార సుతోదార పోషణార్థమై" అన్నాడు హాలిత్య జీవించిన సత్కవి పోతన. శబ్దాలంకారలాలిత్యం, పాత్రచిత్రణ, రసపోషణ, వర్ణనాచాతుర్యం అనితర సాధ్యంగా సాయి సందర్భోచితంగా తెనుగు, సంస్కృత శబ్దాలను ప్రయోగించి "అందరి మెప్పింతు.

పాఠ్యభాగ సారాంశం (ప్రహ్లాదుని గుణశీలాలు)

సందర్భవి ఆ హరి సైతం పారమణధర్మరాజా! ఆ దానవేంద్రుని నలుగురు కొడుకుల్లో ప్రహ్లాదుడు హరిభక్తుడు ప్రాణులను తనలాగా భావించే సమదర్శి. పెద్దలు తనకు ఎదురైనప్పుడు గౌరవ కనిపిం నమస్కరించే వినయతత్పరుడు. పరస్త్రీలు కన్పిస్తే మాతృభావనతో ప్రక్కకు తొలగిపొ ససుగుణ శీలి. దీనులను తల్లీతండ్రియై ఆదరించే ఆర్ద్ర హృదయుడు. స్నేహితులను సా భావంతో చూసే సహృదయుడు. గురువులను దైవసమానంగా సేవించే ఆదర్శ నవ్వులకైనా అసత్యమాడని సత్యవంతుడు.

మంచీమర్యాద తెలిసిన మహోత్తముడు ప్రహ్లాదుడు ధర్మనందనా! సకల సలక్షణాలు కల్గిన సజ్జనుడైన ప్రహ్లాదుడు అందరి ఐశ్వర్యం, విద్య విషయాల్లో అధికుడైనా ఆవంత గర్వంలేని వినయశీలి. సకల భోగభాగ్యాల మధ్య పెడి చలించని ధీరుడు. యవ్వనం, రూప, బలవిలసితుడైనా కామక్రోధాలు తెలియనినా ఏడుస్తు అందమైన కాంతలు, విలాసాలు కళ్ళముందు కనిపించినా శృంగార భావాలు మను పాట మరించని స్థిరచిత్తుడు. లోకంలో గొప్ప ఐశ్వర్యాలను గూర్చి విన్నా వాటిని ఎధ్య కోరుకొనని సంయమనశీలి. అనునిత్యం విష్ణువుని గూర్చిన ఆలోచన, ఆసక్తి, అరాటు ఇతర ఆలోచనలు లేని విష్ణుభక్తి తత్పరుడు ప్రహ్లాదుడు. లోకంలో సుగుణాలన్నీ మూర్తీభవించాయి. అతని మనస్సులో విష్ణుభక్తిలా, ఆ సుగుణాలు సైతం అతన్ని పెట్టిపోవు. ఓ మహారాజా! ప్రహ్లాదుడు రాక్షస కులంలో పుట్టినప్పటికీ దేవతాశ్రవ మాత్రం ద్వేషంలేకుండా వారి సభల్లో ప్రహ్లాదుని వంటి గుణవంతుణ్ణి మేము గొప్ప కవులు ప్రశంసించినట్లు" మెచ్చుకుంటారు. మీ వంటి. మహానుభావులు, భక్తితో, రాజు కొరుకైన మెచ్చు కొందురుగులాఅన్నాడు రుడు సుగుణాల అతని గుణాలను ప్రశంసించేందుకు సమయం సరిపోరు. అతడి సుగుణాలను టే అదిశేషునికైనా దేవగురువైన బృహస్పతికైనా, భారతీదేవి భర్త అయిన సృష్టికర్త

ప్రహ్లాదుని విష్ణుభక్తి తత్పరత: అనితర ససాధ్యమైన సుగుణశీలి ప్రహ్లాదుడు.

తత్పరతతో అనునిత్యం శ్రీవారిని ఆరాధినస్తుండేవాడు. విష్ణుధ్యానతత్వవతలో అలౌకి ఉదాన్ని పొందేవాడు. అతడి హరిభక్తి పారమ్యత నానాటికి అతిశయించింది. ఒక్కొక్కసారి తన దగ్గరకు వచ్చినట్లు భావించేవాడు. విష్ణువు తనతో అడుతున్నట్లు అనుభూతిని దేవాడు. తోటి బాలురతో అటాడేందుకు మరిచిపోయేవాడు. ఒక్కోసారి

విష్ణువు తనతో జిల్లాడుతున్నట్లు మైమరిచి పోయేవాడు. ఒక్కోసారి పారవశ్యంతో మాధవుని దర్శించినట్లు యత్వంతో బాహ్య ప్రపంచాన్ని మరచిపోయేవాడు. అనునిత్యం విష్ణుపాద పద్మాల ఉన్నందున అతడి మనస్సు దివ్యమైన అలౌకికానందంతో నిండి పరవశించేవాడు. శ్రీరనిలో జడత్వం లేశమంతైనా లేకున్నా భక్తిపారవశ్యంవల్ల పైకి జడునిలా స్తబ్దంగా చేవాడు.

ధర్మజా! మహానుభావుడైన ప్రహ్లాదుడు మంచి నీరు త్రాగే సమయంలో, మాట్లాడే దర్భంలో, ఆటలాడే సమయంలో. అన్నం తినేప్పుడు సర్వకాల సర్వావస్థల్లో అనునిత్యం వారిస్కరణే. నడుస్తున్నా, నవ్వుతున్న నారాయణుడి ధ్యానమే. చివరన నిద్రించే సమయంలో శ్రీవారి చరణారవింద సంస్మరణామృతాన్ని ఆస్వాదించి ఇహ లోక స్పృహ లేక భక్తి -మృతలో మైమరచేవాడు.

- ప్రహ్లాదుడు ఒక్కొక్కసారి హరినామ సంస్మరణలో మైమరిచి ఒంటరిగా కూర్చుని ఒస్తుండేవాడు. అంతంలేని హరిభక్తి ప్రపూరిత మనస్కుడై ఒకొక్కసారి గొంతెత్తి విష్ణు మలను అలపించేవాడు. విష్ణువే తప్ప వేర్వేరు లేరని గట్టిగా వారిస్తూ పకపక నవ్వేవాడు. - నోసారి కమలాక్షుడినే పెన్నిదిగా కన్నులారా చూశానని అహ్లాదంతో పొంగిపోతూ, ఛులేసేవాడు. వేరొకసారిఁ మాధవా! మధుసూదనా! అని మైమరచి పిలుస్తూ కుండభాష్పాలు రాలుస్తూ భక్తిపారవశ్యంతో పులకించిపోయేవాడు. ఒక్కోసారి కళ్లు నిర్లిప్తంగా ఒకచోట నిలుచొని ఉండేవాడు.

ప్రహ్లాదుడు ఏ విధంగా ప్రవర్తించినా, ఏ పని చేసినా అతడి హృదయమంతా హరి కాదమయంగా ఉండేది.

ప్లోరునికి పూర్వజన్మలో మహా భక్తులతో మంచి స్నేహం ఉండేది. ఆ పూర్వజన్మవాసనవల్ల ఈ జన్నలో కూడా శ్రీహరి పాదపద్మాల మీద భక్తి ఏర్పడింది. చెద్దవారు చెంత ఉండి ప్రలోభపెట్టినా అతడి చిత్తం విష్ణువు మీదనుండి మరల్చలేదు. సంసార జ నీ సా చిక్కుకోకుండా సకల జాగ్రత్తగా సంచరించేవాడు. పెద్దల పట్ల సుగుణశీలి. లతలను కొడవళ్లతో కోసినట్లు కర్మబంధాలను ఛేదించిన స్థిరచిత్తుడు ప్రవ్వు అటువంటి భక్తి తత్పరుడు, పవిత్రుడైన పుత్రుడిమీద రాక్షస రాజైన హిరణ్యకశిపుడు వీరే తొలి పెంచుకొన్నాడు. కనికరంలేని కఠినాత్ముడై కన్న కుమారుని చంపేందుకు భట గొప పంపించాడని నారదుడు చెప్పగా ధర్మజుడు ఆశ్చర్య చకితుడై ప్రశ్నించాడు. నారద మునీం లోకంలో కుమారులు అసమర్థులైనా, దుర్బలులైనా, దుర్మార్గులైనా తండ్రులు వారిని మార్గంలోకి మరల్చడానికి ప్రయత్నం చేస్తారు. అంతేకాని కొడుకులతో ఎవరైనా శత్ర నేర పెట్టుకొంటారా? కొడుకులను చిత్రహింసలు పెట్టే తండ్రులుంటారా? సుగుణ రత్నావడు | G ప్రహ్లాదుని పరమపవిత్రుడైన పుత్రుని కన్నందుకు హిరణ్యకశిపుడు సంతోషించకని దీ హింసించడానికి అతడికి ఏ విధంగా మనస్కరించిందన్నాడు? ప్రహ్లాదుని గుణుగుడా ప్రశంసిస్తూ మునీశ్వరా! ప్రహ్లాదుడు బుద్ధిమంతుడు, దయాశీలుడు, అందమైనవాడు, పాదపద్మాలను స్మరించే భక్తిత్సరుడు. గురువులను విధేయతతో నమస్కరించేవా గొప్పతేజోవంతుడైన బాలుడు. సజ్జనులచే సన్నుతించబడినవాడు. కోరికలను జయి: సుపుత్రుని కన్నతండ్రి కనికరంలేకుండా ఎందుకు చంపాలనుకున్నాడు ? అని ఆశ్చర ప్రశ్నించాడు? ధర్మరాజు ప్రశ్నలచేసిడి బాధ్యత మీకు అప్పగిస్తున్నాదని చారు.

వారు శ్రద్ధతో సమస్త విద్యలను, శాస్త్రాలను బోధించారు. ప్రధారుడు ముంచని విష్ణుభక్తితో సమస్త విద్యలను నేర్చుకొన్నారు. ఉపాధ్యాయులు తన అర ప్పును చెప్పే కొద్దీ విధేయతతో గురువులను ఎదిరించక భక్తిలో లీనమై విద్యపేశమునాడు. పత్రిలో వారు చెప్పినవన్నీ అసత్యాలన్న దృఢసంకల్పంతో వారు చెప్పినవన్నీ చెప్పినట్లు శుక్ర కున్నాను. హిరణ్యకశివుడు ప్రహ్లాదుని విద్యాభ్యాసం విషయమై గురువులు ఏమి చెప్పారో ప్రహ్లాదుడు ఏమి చదువుతున్నాడో? అన్న అనుమానంతో గురువులను పిలిచి ప్రచు ఎకు పరీక్షించదలచాడు. ఒక పెద్ద భవనంలో కూర్చుని సంతోషంతో అరిషత్వర్గాలను దయించినవాడు, హరిచింతనాస్బుత పానంలో కఠోర దీక్షారతి ప్రజ్ఞాన కుమారుని -లిపించుటకు సేవకులను అజ్ఞాపించాడు. ప్రహ్లాదుడు వచ్చిన నీదప వాత్సల్యంతో దగ్గరకు తన తొడపై కూర్చుండబెట్టుకొని "నీ విద్యాభ్యాసం ఉత్సాహంగా ప్రభుమంత్రశక్తి రచనలతో కూడి సాగుతున్నదా? గొప్ప8 జ్ఞాన సంపన్నుడివైతివా? వేదశ్యాస్త్రాలను అధ్యయనం శ్చరం చేసితివా? అని అడిగాడు. పోతన హిరణ్యకశిపునిలో కనిపించే పితృహృదయాన్ని అత్యంత సహజంగా అవిష్కరించాడు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదునితో "కుమారుల ముద్దులొలికే రామ పెలుకులు తల్లిదండ్రులకు నిరంతరం ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. తల్లిదండ్రుల తాపాన్ని, శ్రమనీ, నిశితం ముఃఖాన్ని తొలగిస్తాయి. వారి పలుకులు తండ్రుల చెవులకు అలంకారాలు, ఆహ్లాదపరితాలు ని నా అన్నాడు. ప్రహ్లాదుడితో హిరణ్యకశిపుడు "నీవు చదినిని దానిలో నీ మనసు స్థిరంగా నాటుకున్న బడి విషయాన్ని చెప్పుమని అడిగాడు. అప్పుడు ప్రహ్లాదుడు తండ్రీ! సమస్త ప్రాణులు ఇల్లు అనే నోమి చీకటి నూతిలో పడి మీరు మేము అనే చిత్త చాంచల్యంతో భేదంతో కూడిన జ్ఞానం కలవారై ప్రవర్తించరాదు. సర్వం విష్ణువు విలాసమే కాని వేరుకాదు'

అని భావించి ఆ మహావిష్ణువుని ద మనస్సులో నిలుపుకొని ధ్యానిస్తూ, అరణ్యంలో ఉండి తపస్సుసేయుట అన్ని విధాలా 2 3 శ్రేయస్కరమని ప్రహ్లాదుడు తండ్రితో చెప్పాడు. పోతన క్లిష్టతరమైన వేదాంత విషయాన్ని – సులువైన శైలిలో సరళంగా ప్రహ్లాదుడి ద్వారా వివరించాడు. హిరణ్యకశిపుడు తన కుమారుడు ప్రహ్లాదుడు తన విరోధియైన విష్ణువుకు ప్రీతికరములైన మాటలు పలుకగా ఆశ్చర్యంతో లా పిల్లలందరూ పెద్దలు చెప్పినట్లు నేర్చుకుంటారు. పెద్దల మాటలకు ఎదురు వెప్పకుండాకు సమాధానంగా నారదుడు ఇలా వివరించాడు. గౌరవ విధేయతల్వ

ధర్మజా! నీవు చెప్పినట్లే దానవేశ్వరుడు కొడుకును తన మార్గంలోకి తీసుకురామా పలు విశ్వప్రయత్నంచేశాడు. హిరణ్యకశిపుడు ఒకరోజు పుత్రుడైన ప్రహ్లాదుని పిలిచి నిరి దు పరిశీలించి మనససులో ఇలా అనుకున్నాడు. “వీడు సంప్రాప్తించిన స్వర్గరాజ్యపదవిని అనా లెక్కచేయునట్లులేదు. వీడిలో రాజ్యకాంక్ష ఉన్నట్లులేదు. సాధారణ వ్యక్తిగా, దుర్బలుడి వివా న్నాడు. రాజకుమారుడి రాజసం, పౌరుషం వీడిలో లేవు. ఒకవేళ చదువు చెప్పిస్తే మనోచి తీ కలిగి చురుకుతనంగా ఉంటాడేమో” ఆశతో చదివించే ప్రయత్నం చేశాడు.

ప్రహ్లాదుని విద్యాభ్యాసం:

వారణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుని మబిలిచి ‘చదువని వాడు మంచి దిడు తెలియని అజ్ఞుడనీ, చదివిని వానికి మంచి శ్రే వివేకం కలుగుతుందని చదువు ప్రయోజనాన్ని వివరించాడు. కనుక నిన్ను సు ఉపాధ్యాయుల దగ్గర చదివించెదనన్నాడు. వెంటనే అసురగురువైన శుక్రాచార్యుని కొడప్ర చండుని,

అమార్కుని పిలిపించి సత్కరించి వారికి తన కుమారుడైన ప్రహ్లాదుని విద్యాంగ అప్పగించే సమయంలో “నా కుమారుడు అజ్ఞాని, అంధునివలె లౌకిక న్న శ్రీ ప్రహ్లాదుడు తండ్రికి విష్ణుభక్తి పరమార్థాన్ని వివరించుట: త్రికరణశుద్ధిగా, నవవిధ భక్తిమార్గాలలో సర్వాంతర్యామియైన విష్ణువునే నమ్మి సే రాక్షస రాజా సాధువుగా జీవించుట శ్రేయస్కరమని భావిస్తున్నానని తండ్రితో ప్రహ్లాదుడ చెసి విష్ణుభక్తిలేని వారి జీవితాలు వ్యర్థాలన్నాడు. అవి గ్రుడ్డివాని పాలిటి వెన్నెలలం చెవిటి వారి పాలిటి శంఖుధ్వనులన్నాడు. మూగవానికి చేసిన సద్రంధాల బోవల నపుంసకునికి స్త్రీల పట్ల కోరికలు వంటివి. కృతఘ్నునితో బంధుత్వాల వంటివి. దా పోసిన హోమద్రవ్యాల వంటివి. లోభివాని సంపదల్లాంటివి. పందికి సువాసనా వంటివి. పోతన ప్రహ్లాదుని వోట విష్ణుభక్తిలేని వారి జీవితాలు వ్యర్థాలని చెప్పేందుకు ఔచిత్యమైన గొప్ప ఉపమానాల ద్వారా హిరణ్యకశివునకు చెప్పించాడు. ప్రహ్లాదుడి వి పారమ్యతను వివరిస్తూ తండ్రీ! విష్ణువును పూజించే చేతులే చేతులు. ఆయనను ప్రశం నాలుకే నాలుక, ఆయనను చూసే కళ్లే కళ్లు. ఆయనకు నమస్కరించే శిరస్సే శిరస్సు కథలు విన్న చెవులే చెవులు. హరియందు లగ్నమైనదే మనస్సు, ఆయనకు ప్రదకై చేసేవే పాదాలు. విష్ణుమీద ఉండే బుద్దే బుద్ధి. ఆయనను ధ్యానించేదే మంచి రోజు. ఆయు సంబంధించిన గాథలే చదువు. విష్ణువుని గూర్చి తెలిపేవాడే గురువు. హరిని పొయు చెప్పేవాడే తండ్రి అని ప్రహ్లాదుడు తండ్రికి చెప్పాడు. తండ్రితో విష్ణు సేవే సర్వస్వము "విష్ణుసేవకు పనికిరాని శరీరం శరీరం కాదు. కేవలం గాలితో నిండిన తోలుతిత్తిలాంటి. వైకుంఠుని ప్రశంసించని నోరు నోరే కాదు. ఢమఢమ శబ్దం చేసే ధక్కవంటిది. హరిహ చేయని చేయి చేయి కాదు. చెట్టుకొమ్మతో చేయబడ్డ తెడ్డు వంటిది. కలమలేశుని కాయ కళ్లు కళ్లేకావు. శరీరమనే గోడలో ఉన్న కిటికీల్లాంటివి. చక్రిని ధ్యానింపనివాని

జన్మజన్మకార కదులుతున్న నీటి బుడగలాంటిది. విష్ణుభక్తిలేని విద్వాంసుడు రెండుకాళ్లున్న పశువేనన్నా. తండ్రీ ! బ్రహ్మకైనా సరే విష్ణుసేవ అనే గాలి లేక సంసారమనే మేఘాల గుంపు తొలగిపోద విష్ణుసేవ అనే అమృత వర్షం లేకుండా తాపత్రయమనే కారుచిచ్చులు చల్లారవని, భగవళ్ళేర అనే బడబాగ్ని లేకుంటే సమస్త పాపసమూహాలనే సముద్రాలు ఇంకిపోవు. విష్ణుసంకీ

వష్లోం బోధించి తీసుకొ నిశ్చల మండ భృగువు ప్రభు అని కుమా చెప్పుత విషయ

వారి జ్ఞాన గ్రుద్రా విష "లో దుష్ప్ర సూర్యకాంతులు లేకుండా కారు చీకట్లు తొలగిపోవు? విష్ణుధ్యానమనే కాటుక లేకుండా పవిత్రమైన ముక్తి అనే నిధి కన్పించదని ప్రహ్లాదుడి తండ్రి హిరణ్యకశివునితో విష్ణుభక్తి రహాత్యాన్ని వివరించాడు. ప్రహ్లాదుడు తండ్రిముందు నిర్భయంగా, నిర్లక్ష్యంగా పలుకుతున్న మాటలు హిరణ్యకశివుని చెవులకు కంటకాల్లా స్ఫురించాయి. హిరణ్యకశిపుడు కోపంతో పళ్లు పటపట కొరుకుతూ గురుపుత్రుని చూసి కపటబుద్ధితో ప్రహ్లాదుడికి విష్ణుకథలు బోధించితివా? అని నిందించాడు. ప్రహ్లాదుని నీతిశాస్త్ర కోవిదునిగా సుశిక్షితునిగా తీర్చిదిద్దెదనని తీసుకొని పోయి విరోధియైన విష్ణుకథలు నేర్పి నన్ను మోసగించితివి. దుర్మార్గుడా! నీవు ఉప్పి భృగువంశమున పుట్టిన సద్రాహ్మణుడివని మోసపోతిని. కాని నీవు బ్రాహ్మణ వేషంలో ఉన్న 2 కపటపు బ్రాహ్మణుడవని తీవ్రంగా నిందించాడు. బ్రాహ్మణుడా! అన్యాయమార్గ వర్తనులను డి నిశ్చయం. నీవు నన్ను మోసం చేసి నా కుమారుడికి చెడు నేర్పి పాపివైతివని హిరణ్యకశిపుడు దుల మందలించాడు..

-టిచెడు తలంపు కలవారిని, పాపపు పనులుచేసిన వారిని రోగాలు పీడించునట్లు పీడింపబడుట ఎన్నోద్దురసించే హిరణ్యకశివునితో గురునందనులు రాక్షస రాజా! మేము మీ పురోహితులం. దృగువంశ సంజాతులం. మీకు నెయ్యులం. మేము అన్ని విధాల ప్రేమించి గౌరవించదగిన ప్రభువైన మీ కుమారుని చెడగొట్టుటకు మీ విరోధులం కాము. మీరట్లు ఆలోచించవద్దు అని వేడుకున్నారు. గురుపుత్రుల సానునయ వాక్యాలు విన్న హిరణ్యకశిపుడు ప్రహ్లాదునితో విష్ట కుమారా! నీకు గురువులు చెప్పక విపక్ష నీతులు నీకు ఎవ్వరు నేర్పారు? వారెవరో నాకు క్షీణం చెప్పమని అడిగాడు.

..........

మనకు దమని మని -పూజ చనిన్నాడుడ్రాడు?

ప్రత్సేవ కీర్తం

ప్రహ్లాదుడు తండ్రితో అజ్ఞానపు చీకటిలో పడి సంసార జీవితమే నిత్యమ విషయలోలురై మాటిమాటికి మరణిస్తూ జన్మిస్తూ అనుభవించిన దానినే అనుభవిస్తున్నారు వారికి ఇతరులు చెప్పినా వారంతటవారు అడవుల్లో సంచరించినా వారికి విష్ణుభక్తి కా జ్ఞానం కలుగదు. విష్ణుభక్తి లేక చెడిపోతున్నారన్నాడు. తండ్రీ ! కొందరు మానవులు బ గ్రుడ్డివాడు, మరో గ్రుడ్డివానిని తోడుకొని, కోరిన దానిని తెచ్చుకోలేనట్లు, కర్మల బద్ద విష్ణువును దర్శించలేరు. కొందరు విష్ణుపాదధూళిని ధరించుట చేత మాత్రమే కర్మరహిత.. విష్ణు సాలోక్యాన్ని పొందగలరని చెప్పాడు. ప్రహ్లాదుడు తన శాస్త్రజ్ఞానాన్ని గూర్చి తండ్రి “లోకంలో సర్వశాస్త్రాలు తాను చదివితినన్నాడు. ఏ కొరతలేదు. వేయిమాటలెందుకు

భార్యాబిడ్డలనే జలజంతువులు, తీవ్రమైన కోరికలు, గర్వం, కోపం అనే తరంగాలతో కూడా సహఘోరమైన అంతులేని సంసార సముద్రాన్ని విష్ణభక్తి అనే ఓడ చేతనే దాటగలం. కా దుష్టబుద్ధితో సాధ్యంకాదని స్పష్టంగా విష్ణుభక్తి పారమ్యతే శరణ్యమని చెప్పాడు.

........

ప్రహ్లాదుని విద్యాభ్యాసాన్ని తెలుపండి.

ప్రహ్లాదుని విద్యాభ్యాసం: హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుని దగ్గరకు బిలిచి 'చదువని వాడు మంచి చెడు తెలియని అజ్ఞుడని, చదివిని వానికి మంచి వేముల వివేకం కలుగుతుందని చదువు ప్రయోజనాన్ని వివరించాడు. కనుక నిన్ను మంచి ఉపాధ్యాయుల దగ్గర చదివించెదనన్నాడు. వెంటనే అసురగురువైన శుక్రాచార్యుని కొడుకులైన వందుని, అమార్కుని పిలిపించి సత్కరించి వారికి తన కుమారుడైన ప్రహ్లాదుని విద్యాభ్యాసానికి అప్పగించే సమయంలో "నా కుమారుడు అజ్ఞాని. అంధునివలె లౌకిక స్పృహ లేక ప్రవర్తిస్తున్నాడు. నా పరాక్రమం, ఘనతలు తెలిసికొనే ప్రయత్నం చేయడు." మీరు మాకుగురువర్యులు, దయాస్వభావులు, ఆత్మబంధువులు, మా ప్రహ్లాదుని విద్యావంతునిగా నన్ను ధన్యుని చేసిడి బాధ్యత మీకు అప్పగిస్తున్నానని ప్రార్థించాడు. వారు ప్రహ్లాదుని వెళ్ళి అతడి సమవయస్కులైన కొందరు అసుర బాలురను సహశ్రోతలుగా చేర్చి విద్యాసా ప్రారంభించాడు. వారు శ్రద్ధతో సమస్త విద్యలను, శాస్త్రాలను బోధించారు. చలించని విష్ణుభక్తితో సమస్త విద్యలను నేర్చుకొన్నాడు. ఉపాధ్యాయులు తన అసురు గొప్పను

చెప్పే కోర్కే విధేయతతో గురువులను ఎదిరించక భక్తిలో లీనమై విద్యనేర్చుకున్నా గురువులు చెప్పిన విషాయాలను ఏ మాత్రం ప్రశ్నించకుండా శ్రద్ధతో ఊకొట్టేవాడు.

దృషన్లలో వారు చెప్పినవన్నీ అసత్యాలన్న దృఢసంకల్పంతో వారు చెప్పినవన్నీ చెప్పి నేర్చుకున్నాడు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని విద్యాభ్యాసం విషయమై గురువులు ఏమి రెపాటి ! డ ఏమి చదువుతున్నాడో! అన్న అనుమానంతో గురువులను పిలిచి ప్రపం పరీక్షింపదలచాడు. ఒక పెద్ద భవనంలో కూర్చుని సంతోషంతో అరిషడ్వర్గాలు జయించినవాడు, హరిచింతనామృత పానంలో కఠోర దీక్షారతి ప్రహ్లాద కుమార పిలిపించుటకు సేవకులను అజ్ఞాపించాడు. ప్రహ్లాదుడు వచ్చిన పిదప వాత్సల్యంతో దగ్గరు పిలిచి తన తొడపై కూర్చుండబెట్టుకొని "నీ విద్యాభ్యాసం ఉత్సాహంగా ప్రభుమంత్రం యోచనలతో కూడి సాగుతున్నదా? గొప్ప జ్ఞాన సంపన్నుడివైతివా? వేదశాస్త్రాలను అధ్యయన చేసితివా? అని అడిగాడు. పోతన హిరణ్యకశిపునిలో కనిపించే పితృహృదయాన్ని అత్యంత సహజంగా ఆవిష్కరించాడు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదునితో "కుమారుల ముద్దులో పలుకులు తల్లిదండ్రులకు నిరంతరం ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. తల్లిదండ్రుల తాపాన్ని, శ్రమ దుఃఖాన్ని తొలగిస్తాయి. వారి పలుకులు తండ్రుల చెవులకు అలంకారాలు, అహ్లాదభరితాలు అన్నాడు. ప్రహ్లాదుడితో హిరణ్యకశిపుడు "నీవు చదివిని దానిలో నీ మనసు స్థిరంగా నాటుకు విషయాన్ని చెప్పుమని అడిగాడు. అప్పుడు ప్రహ్లాదుడు తండ్రీ! సమస్త ప్రాణులు ఇల్లు చీకటి సూతిలో పడి మీరు మేము అనే చిత్త చాంచల్యంతో భేదంతో కూడిన జ్ఞానం కలవాలి 3. ప్రవర్తించరాదు. సర్వం విష్ణువు విలాసమే కాని వేరుకాదు' అని భావించి ఆ మహావిష్ణువుని మనస్సులో నిలుపుకొని

ధ్యానిస్తూ, అరణ్యంలో ఉండి తపస్సుసేయుట అన్ని విధాలా శ్రేయస్కరమని ప్రహ్లాదుడు తండ్రితో చెప్పాడు. పోతన క్లిష్టతరమైన వేదాంత విషయాని సులువైన శైలిలో సరళంగా ప్రహ్లాదుడి ద్వారా వివరించాడు. హిరణ్యకశిపుడు తన కుమారురు ప్రహ్లాదుడు తన విరోధియైన విష్ణువుకు ప్రీతికరములైన మాటలు పలుకగా ఆశ్చర్యంటే "పిల్లలందరూ పెద్దలు చెప్పినట్లు నేర్చుకుంటారు. పెద్దల మాటలకు ఎదురు చెప్పకుండా ఉంటారు. కాని ప్రహ్లాదుని ఎవరో బెదిరించి తన శత్రువులకు ఆనందంగా మాట్లాడిస్తున్నా అన్న అనుమానం వ్యక్తపరచాడు.

సజ్జనుడైన ప్రహ్లాదుడు అందరి ఐశ్వర్యం, విద్య వంటి విషయాల్లో అధికుడైనా అవంత గర్వంలేని వినయశీలి. సకల భోగభాగ్యాల మధ్య పెరిగినా చలించని ధీరుడు. యువ రూప, బలవిలసితుడైనా కామక్రోధాలు తెలియనివాడు, అందమైన కాంతలు, విలా కళ్లముందు కనిపించినా శృంగార భావాలు మనస్సులో పాట మరించని స్థిరచిత్తుడు. లోకం గొప్ప ఐశ్వర్యాలను గూర్చి విన్నా వాటిని ఎప్పుడూ కోరుకొనని సంయమనశీలి. అనుచి విష్ణువుని గూర్చిన ఆలోచన, ఆసక్తి, అరాటంతప్ప ఇతర ఆలోచనలు లేని విష్ణుభక్తి తత్పరును ప్రహ్లాదుడు. లోకంలో సుగుణాలన్నీ అతడిలో మూర్తీభవించాయి.

…………

శ్రీ ప్రహ్లాదునికి హిరణ్యకశిపుని ఉపదేశాన్ని వ్రాయండి.

2 2|| ప్రహ్లాదునికి హిరణ్యకశిపుని ఉపదేశం: హిరణ్యకశిపుడు తన కుమారుడు ప్రహ్లాదునితో తాము చేయవలససిన పనులు నిర్దేశినూ ప్రహ్లాదా ! మనం దేవతలను నూ పారద్రోలాలి. ఇంద్రాది దేవతలను బాధించాలి. సిద్ధుల్ని పీడించాలి.

మునిశ్రేష్ఠులవుప్పును బాధపెట్టాలి. యక్షులు, కిన్నరులు, గంధర్వులు, గరుడులు, నాగులు మొదలైన వారివి నాశనం చేయాలి. నీవు అజ్ఞానంతో కళ్లు మూసుకొని పోయి మన విరోధియైన విష్ణువుని హరీగిరీ యంచు ప్రస్తుతించి ఎందుకు చెడిపోదువు? అని ప్రహ్లాదుడికి బుద్ధులు చెప్పాడు. హిరణ్యకశిపుడు మాటల ద్వారా రాక్షసులు ఏం చేయాలో ఏం చేయకూడదో వ్యక్తమవుతుంది.

రండి" ప్రహ్లాదుడు తండ్రి మాటలు విని తన గురువుల వైపు చూసి "అజ్ఞానాన్ని నాశనం చేసి, కోరికల్ని జయించి, భగవంతుడిని ధ్యానించే జ్ఞానుల మనస్సులో మీరు, మేము అవే అర్థంలేని భేదభావం ఉండదు. అటువంటి సమదృష్టిని కలిగించే భగవంతుడికి నమస్కరిస్తున్నాను" అని గురువులతో పలికాడు.

.........

ప్రహ్లాదుని విష్ణుభక్తి తత్పరతను వివరించండి.

11 ప్రహ్లాదుని విషష్ణుభక్తి తత్పరత: గురువర్యా! కొందరు మూర్ఖులు మేము,

తాము అనే భేదభావంతో మాట్లాడెదరు. సర్వాత్మకుడు, జ్ఞానులు మాత్రమే తెలిసికోగలవాడైన విష్ణువును సంప్రదాయ పద్ధతిలో ఆయనను గూర్చి పలుకలేరు. ఆ మూర్ఖులే కాక, వేదవిదులైన బ్రహ్మాదులు కూడా విష్ణువు నెరుంగజాలరు. అటువంటప్పుడు సాధారణులైన వ్యక్తులు ఆ మహాత్ముడైన విష్ణువును దర్శింపలేరని ప్రహ్లాదుడు పలికాడు. పోతన ప్రహ్లాదుని నోట విష్ణు ఘనతను, ఔన్నత్యాన్ని గొప్పగా పలికించాడు.

ప్రహ్లాదుడు గురువుతో బ్రాహ్మణోత్తమా! దైవ మహిమవల్ల మా మనస్సులో అయస్కాంతం పట్ల ఇనుము ఆకర్షితమైనట్లు విష్ణువు పట్ల ఆకర్షితమవుతుందని చెప్పాడు. ప్రహ్లాదుడు తన విష్ణుభక్తి తత్పరతను వివరిస్తూ "మందార పుష్పంలోని మకరందాన్ని త్రాగి మధించిన తుమ్మెద ఉమ్మెత్త చెట్లపైకి వెళ్లదు. స్వచ్ఛమైన ఆకాశగంగాతరంగాల్లో విహరించే రాజహంస సాధారణ నదుల్లో విహరించదు. లేత తీయమామిడి చివుళ్లు తిని పారవశ్యంతో పాడే కోయిల ముళ్ళచెట్లపైకి వెళ్లదు. 'పున్నమి నాటి జాబిల్లి పండువెన్నెల త్రాగి ఆనందించే చకోరపక్షి మంచుగడ్డలు తినేందుకు వెళ్లదు. అదేవిధంగా విష్ణుపాద పద్మ ధ్యానం అనే అమృతపానంతో మధించిన నా మనస్సు మరో దైవం పట్ల మరలదని గురువుతో నిష్కర్షగా చెప్పాడు. పోతన ప్రహ్లాదుని విష్ణుభక్తి తత్పరతను చక్కని మాలోపమాలంకారంతో విశదీకరించాడు.

.........

ప్రహ్లాదుని గురువులు కోపించిన విధాన్ని వ్రాయండి.

ప్రహ్లాదుని గురువు కోపించుట: గురువు ప్రహ్లాదుని విష్ణుభక్తికి కోపించి

ప్రహ్లాదా! కులపాంసనా! అయిదేళ్ళ పసివాడవు. శత్రువుల భూషణుడిగా, తర్కవాక్యాలు వెలుకుతుంటివి. మేము కష్టపడి బోధించిన శాస్త్రాల్లో విషయాన్ని కొంచెమైనా ప్రభువు వద్ద చెప్పక మాకు తలవంపులు కలిగేట్లు చేసితివని నిందించాడు. ఈ ప్రహ్లాదుడు హిరణ్యకశిపునికి శత్రువేగాని కొడుకు కాడు? రాక్షస కులం అనే మంచి గంధపు వనంలో ముళ్ల చెట్టులా పుట్టాడు. నిరంతరం రాక్షస వంశ

నాశకుడైన విష్ణువునే స్తోత్రం చేస్తున్నాడు. ఇతడిని గట్టిగా దండిస్తేగాని మారడని పట్టుకొని కొట్టండని గురువు తీవ్రమైన ఆగ్రహంతో పలికాడు.

హిరణ్యకశిపునితో రాజా ! మీరు కోప పడవద్దు. మీ పాదాల సాక్షిగా గట్టిగా కంపించి దండించి చండామార్కులు తమ చాతుర్యంతో ధర్మార్థ కామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను అనేక సార్లు తరచి తరచి బోధించారు. సామదాన భేద దండా చతుర్విధోపాయాలను క్షుణ్ణంగా నేర్చి రాజనీతి కోవిదుడయ్యాడని నిర్ధారించుకొని ప్రహ్లాదు తల్లికి తెలియజేశాడు. ఆమె ప్రహ్లాదుని చక్కగా అలంకరించింది. గురువులు ప్రహ్లాదుని మహారాజు వద్ద మెలగవలసిన విధానాన్ని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో విష్ణుగాథల వినిపించవద్దన్నారు. తాము నేర్పిన రాజనీతి విశేషాలను తెలుపమన్నారు.

.............

వరూధినీ ప్రవరులు

(స్వారోచిష మనుసంభవము – ద్వితీయాశ్వాసం) 1పేద్యం"ఆటఁజని కాంచె మంచీ 77వ వచనం నిత్యకృత్య సత్కర్మకలాపంబు నిర్వర్తించె" వరకు)

అల్లసాని పెద్దన  కవి పరిచయం

ఆంధ్ర కవితా పితామహునిగా పేరు గడించిన అల్లసాని పెద్దన శ్రీకృష్ణదేవరాయల లోని అష్టదిగ్గజ కవుల్లో అగ్రగణ్యుడు. సంస్కృతాంధ్ర కవిత్వం ఎలా ఉండాలో ఒక త్పలమాలికలో "పూత మెరుంగలస్ సొగసు కోర్కుల రావలెనాలకించెస్" అని చెప్పి

రాయల చేత గండపెండేరం తొడిగించుకున్నాడు. ఇతడు రచించిన 'మనుచరిత్ర' ఆంధ్రవాఙ్మయంలో మొట్టమొదటి ప్రబంధంగా ప్రసిద్ధికెక్కింది. ఇతను కవిగానే కాక అనకార్యాల్లో రాయలకి సలహాలు కూడా ఇచ్చేవాడు. అందుకే పెద్దనామాత్యుడిగాడయ్యాడు.

కాలం: అల్లససాని పెద్దన కడపజిల్లా, బళ్లారి మండలం దొరాళ (దోర్లాల) గ్రామంలో తగ్గించాడు. ప్రస్తుతం కడపజిల్లాని మాజీ ముఖ్యమంత్రి వై.యస్.ఆర్ జిల్లాలో కమలాపురానికి కాకటగ్రామం ఉంది. దాని ప్రక్కన ఉండే పెద్దనపాడును, అల్లసాని పెద్దనగా పేరు కార్చడమైంది. పెద్దన 1470-1540 శతాబ్ధాల నడుమ జన్మించాడని సాహితీకారులు వారించారు. తండ్రి చొక్కనామాత్యుడు. ప్రసిద్ధమైన మనుచరిత్రకాక 'హరికథాసారము, స్తవ రాజము, అద్వైత సిద్ధాంతము, చాటుపద్యాలు రచించారు. కాని ఇవి అలభ్యాలు

పాఠ్యభాగ సారాంశం (సందర్భం)

వరుణానది ఒడ్డునున్న 'అరుణాస్పదం' పురం ప్రవరుని నివాసం. ఇతడు గరిష్ఠుడైన బ్రాహ్మణుడు. భార్య సోమిదేవమ్మ అనుకూలమైనది. వారు నిత్యం దండ్రులను సేవిస్తూ అంతకంటే అతిథులను ఎంతగానో ఆదరించేవారుఅరుగుతాడు సందర్పోరికంగా చూడాse of చెప్పి దీని సాలులోA రెడ్డి రాగలిగారంటా ప్రవరుని గణాలకు మెచ్చి పేరు ఆ మరుక్షణమే నగిరి రంపైకి వెళ్లి నిలిచాడు. అక్కడ

తనకేమాన్ని రూప్ పులకించిపోయాడు. భగీరకుడు తపసు ఆకాశగంగ దీనికి దిగిన చోటు చూశాడు. పార్వతీ పరమేశ్వరునికి న చేసిన ప్రజలు శివుని మూడవ కంటి మంటకే బూడిదయి జాలిపుట్టించే ప్రదేశాన్ని దర్శిం అగ్ని దేవుడు సస్తరుల అంతలపై మోహం చెందిన ప్రాంతాన్ని, కుమారస్వామి రెల్లుగడ్డిని వంటి వాటిని చూశాడు. సుందరమైన లోయలనీ, సెలయేళ్లస్ చూసి పోయాను. హిమాలయ పర్వత ప్రకృతి సౌందర్యం ప్రవరుణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. ఆ ఎంతోముగ్ధుడైపోయినా, పరమ నిష్ఠాగరిష్టుడైన ప్రవరుడు ఎండ వేడికి కాలిన కరిగిన మంచుబిందువులు పది దుముమ్మనే శబ్దాలపల్ల సమయం మధ్యాహ్నమైట్ గ్రహించాడు. ఇక్కడ' ఉండే దృశ్యాన్ని రేపు చూడవచ్చని, ఇంటి వద్ద "నిత్యం కార్యకలాపాలకి సమయం దాటి పోతోందనుకొని "ఇంటికి చేరాలి" అని సంకల్పించాపారాలకి పూనుకున్న పసరు మందు వలన కరిగిపోయింది. ప్రవరుడి కాయిపడినట్లయింది. అయ్యో ! ఇక ఇక్కడి నుండి నాకు విముక్తి లేదా? మార్గంలో నా జీవితం అంతమై పోవాల్సిందేనా? వసరు ప్రభావాన్ని పరీక్షించడానికి, ఏ కాజీయో, గయో, కురుక్షేత్రమో వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లివుంటే పుణ్యమైనా మనములే కనపడని క్రూరమృగాలు సందరించే ఈ మంచు కొండకెందుకు వచ్చి దైవమా! నా నిత్యానుష్టానాలకి దూరంచేసి మిన్ను విరిగి వద్ద చోటున పడేశావు అని పరిపరి విధాలుగా చింతించాడు.

తేరుకుని "ఈ హిమగిరి మునీంద్రులకి నిలయం. నాకు మార్గం చెప్పే మహాత కనపడకపోదా?" అని ధైర్యం తెచ్చుకొని ముందుకు సాగాడు. కొంతసేపటికి ఎక్కడిమ

ఒకగానం వినపడింది. నేను రక్షించబడెదనని, ఆ గానం వస్తున్న చికు వెళ్లాడు. అక్కడ మధురంగా పాడుతూ, వీణవాయిస్తూ ఉన్న ఒక అద్భుతమైన తినిపించింది. ప్రవరుడు అమెను సమీపించి "ఓ నుందరీ తోడులేకుండా తిరుగుతున్నావు నీవు ఎవతెవు? నేను బ్రాహ్మణి నన్ను ప్రదరుడంచారు. ఉన్నానా ఊరు మార్గం చెప్పి పుణ్యం పట్టించుకోని ఆ సుందరి అతని సౌందర్యానికి పరవశురాలై మనసును లగ్నంచేసింది. "చెంపకి చారచేసి కళ్లు పెట్టుకొని ఎవరినయ్యా దారి అడుగుతున్నావు? ఒంటరిగా జవరాల్ని పలకించే నీ దుందుడుకుతనం ఇకచాలు, నువ్వు వచ్చిన దారిని ఇంతలోనే అదిపోతావా?- ఇంక మాటలు దేనికి ?

నా పేరు వరూధిని అని వంశం యొక్క గొప్పచరిత్రను వారసత్వాన్ని చెప్పింది. పని చూస్తుంటే, ముద్దులొలికే నీ మోము చూస్తే ఎండకు బాగా వాడిపోయి ఉన్నావు. 1 అపరమన్మథాకారా! నా ఆతిథ్యాన్ని స్వీకరించి, నా ఇంట విశ్రమించి, బడిలిక తీరాక. దువుగానీలే, తొందరేమీలేదు" అంది. వరూధినీ మాట తీరును బట్టి మర్యాదస్తురాలను అన్నాడు. అతిథుల యందు భక్తిశ్రద్ధలుగల ఆస్తికురాలు" అనుకున్నాడు. తనను చూడగానే త్తరపాటుతో నిలబడడాన్ని గమనించి స్త్రీలకి కలిగే సహజసిద్ధమైన లజ్జా చేష్టలనుకున్నాడు. మణీ లలామా! నువ్వు చూపించిన మర్యాదను బట్టి ఇంటికి రాకపోయినా వచ్చినట్లుగానే చించు. అగ్నిహోత్రాదికాలైన కర్మకాండలను నేరవేర్చాల్సిన సమయం దగ్గరపడుతుంది. 2 గంధర్వులకి అసాధ్యమైంది ఏదీ లేదు. త్వరగా నన్ను మా ఇంటికి పంపి పుణ్యంకట్టుకో టాడు.

వరూధుని చిరునవ్వునవ్వి "ఓయి వెర్రి బ్రాహ్మణా! ఊరో, ఊరో అంటావు. నీ చెక్కడికి పోతుంది? నీ ఇల్లెక్కడికి పోతుంది? ఇంత సుందరమైన ప్రదేశాలు నీ గుడిసె తక్కువగా ఉన్నాయా? అని, చల్లకి వచ్చి ముంత దాచడం ఎందుకు? నీ మీద నాకు సపు కలిగింది. నన్నేలుకొని స్వర్గసుఖాలను అనుభవించు అని కుండబద్దలుకొట్టినట్లు ప్పింది.

ప్రవరుడు ఆ మాటలకు నిశ్చేష్టుడైపోయాడు. వ్రతదీక్షతో కర్మకాండలతో దినాల్ని రిపే నన్ను కామించావు? నాకిలాంటివేవీ తెలియదు. ఆ దేవతార్చనకి వేళ అతిక్రమించి హోతోంది. వృద్ధులైన నా తల్లిదండ్రులు ఆకలితో అలమటిస్తూ నా రాక కోసం ఎదురుచూస్తూ ఉంటారు. నేను సమయానికి ఇంటికి వెళ్లకపోతే సమస్త ధర్మాలు చెడిపోతాయి. అందువల్ల న్ను ఇంటికి చేర్చడానికి సాయం చెయ్యమని తన దృఢనిశ్చయాన్ని తెలిపాడు. ఊహించని, దురుచూడని ఈ నిరాదరణకి వరూధుని గుండె ఝల్లుమంది. ఎందరో యక్షగంధర్వ, స్నర కింపురుష యువ సుందరులు తన కడకంటిచూపుకోసం పరితపించడమే తెలుసు. మాహనవులు నిరాకరించడాన్ని జీర్ణించుకోలేకపోయింది. సంకల్పసిద్ధితో ఎన్నో ప్రలోభాలతో ముత్తించింది. మీ మానవులు అష్టకష్టాలూ పడి తపస్సులు, యజ్ఞాలూ చేసేది మాలాంటి - సుభాలను అనుభవించడానికే కదా ! అలాంటిది అయాచితంగా నా అంతట నేను - వోనిస్తుంటే కాదని సంసార కూపంలో పడతావేంటి? అందువల్ల "నీయందు మరులుకొని రిన పడి హింసపడుతున్నాను" ఆ పాపం నీకు చుట్టుకుంటుంది" అని బెదిరించింది.

హృదయం దేనిమీద లగ్నం అవుతుందో, ఇంద్రియాలు దేనివల్ల సుఖిస్తాయో అదే అమ్మ అదే ఆనందోబ్రహ్మ. దాన్ని ఊహించుకోమని మెట్టవేదాంతాన్ని చెప్పబోయింది.ఇలా వరూధిని శతవిధాలా ప్రయత్నించినా ప్రవరుడు చలించలేదు. బ్రాహ్మ అయినా సరే వరూధిని వదలకుండా అతని మీదపడి కౌగించుకో ప్రయత్నించింది. ప్రవరుడు వారి హరీ, అని పో అంటూ ఆమెను త్రోసివేశాడు. పరాభవంతో దిగువడి, ఆ వెంటనే మితిమీదిన దుణ్యంతో "దయలేనివాడా! ఇలా హిట గెంటేసే సుకుమారులైన ఇంతులు తట్టుకో గలరా? చూడు నీ గోరు ఎలా గీసుకుపోయిం చనుకట్టుచూపి, అవ్వక మధురంగా ఎడ్చింది. ఓ సుందరాకారా! పరాశరుడు దాన సుఖించలేదా? అతన్ని మీ బ్రాహ్మణులు వెలేశారా? మేనకతో చుట్టరికం పా విశ్వామిత్రుడికి కులంలో వన్నెతక్కువైందా! అప్సరస గుండెలో ఒకర్ని అనుభవించినండు మాందకర్ణి తన మహిమను కోల్పోయాడు? ఇలాంటి వారందరికంటే గొప్పవాడివా? ప్రశ్నించింది? ఈ మాటలేవీ పట్టించుకోని ప్రవరుడు ఆమె తనపై బడినప్పుడు తన బురి అంటుకున్న జవ్వాది మొదలైన సుగంధద్రవ్యాల్ని కడుక్కొని శుచియై, అగ్నిహోత్రుడి

ఓ అగ్ని దేవుడా! దాన జవ అగ్నిహోత్రాదులందు నేను పరతంత్రుడు 8 ఎల్లప్పుడూ త్రికరణశుద్ధిగా నేను భక్తి గలవాడనైతే, ఇతరులయొక్క భార్యలను ధూపులు ఎ కోరవి వాడవైతే నన్ను సగౌరవంగా సూర్యుడు అస్తమించేలోగా నన్ను ఇంటికి చేర్చుతు అని ప్రార్థించాడు.

ప్రవరుడలా ప్రార్థించగానే అగ్నిదేవుడతని దేహంలో ఆవహించి అతనికి అమితమై తేజోబలాన్ని కలిగించాడు. అంతట ప్రవరుడు వాయువేగ మనోవేగాలతో ఇల్లు చేరి A నిత్యకర్మల్ని సక్రమంగా నిర్వర్తించకుంటూ జీవనం సాగించాడు.

సర్వసంగపరిత్యాగులైన మునీశ్వరులు కూడా సాధించలేని ఇంద్రియ నిగ్రహం మామూలు సంసారి ప్రవరుడు సాధించి “భకా” అనిపించుకున్నాడు.ముదేశం పాఠ్యభాగం ఆధారంగా మొల్ల కవితారీతులను వ్రాయండి.

మొల్లకు మధుర మంజులమైన శైలీవిన్యాసం ఆమెకు సహజసిద్ధంగా లభ్యమైంది.. పరళమైన పదాల కూర్పుతో “తేనెసోకనోవ తీయనగురీతి / తోడవర్గమెల్ల తోచకుండ* మధురమైన శైలిలో సరళంగా రామాయణాన్ని రచించి నిగూఢమైన క్లిష్టమైన పదాల కూర్పుగా మాగనెవిటివారి ముచ్చటగా పేర్కొంది.

హనుమంతుడు లంకలో సీతకు రాముని గురించి ఉన్న ఆందోళన పోగొట్టేందుకు “పేమ రాముణ్ణి చూసి వచ్చాను” అనే వితిన్నపై కనుపట్టు దీర్ఘ బాహులనాఁదు ఘనమైన దుందుభిస్వనము వాలదు పద్మరేఖలు గల్గుపదయుగంబులవాలదు చక్కని పీనవక్షంబువాఁడు

కపట మెఱుఁగనిసత్య వాక్యములవాఁడు.

రమణి! రాముందు శుభలక్షణములవాఁదు ఇన్ని గుణముల రూపింప నెసఁగువాఁదు.

వరుస సౌమిత్రి బంగారు వన్నెవాఁడు.

శ్రీరాముడు నీలమేఘచ్ఛాయ శరీరకాంతితో తెల్లని తామరరేకులవంటి కన్నులు గలవాడు. శంఖం వంటి కంఠం కలవాడు. ఆజానుబాహుడు. మేఘగర్జనవంటి కంఠస్వరంతో బలిష్ఠమైన వక్షస్థలంతో భాసించేవాడు. పద్మరేఖలతో విలసిల్లు పాదాలు కలవాడు. సత్యవాక్పాలకుడైన రాముడు సకల శుభలక్షణాలతో అలరారేవాడని ఔచిత్యంగా వర్ణించింది. లక్ష్మణుని గూర్చి చెప్పేటప్పుడు అల్పాక్షరాల్లో అనల్పార్థ రచనా సూత్రాన్ని పాటించి..

"ఇన్ని గుణముల రూపింపన్నగువాఁడు వరుస సౌమిత్రి బంగారు వన్నెవాడు"

శ్రీరాముని లక్షణాలన్నింటితో విలసిల్లే లక్ష్మణుడి శరీరఛాయ మాత్రం బంగారురంగు వంటిదని చెప్పడం మొల్ల కవితా ప్రతిభకు గీటురాయి.

లంకలో సీత తనకు నమ్మకం కలిగే విధంగా హనుమంతుని విజస్వరూపాన్ని చూడకుండా తన శిరోరత్నాన్ని ఇవ్వనని చెపుతుంది. హనుమంతుడు ఆమెకు నమ్మకం కలిగించేందుకు విశ్వరూపాన్ని విస్తరించి ప్రదర్శించినట్లు మొల్ల వర్ణించింది.

చుక్కలు తలపూవులుగా నక్కజముగ మేను పెంచి యంబరవీథిన్ వెక్కసమై చూపట్టిన నక్కోమలి ముదము నొందె నాత్మస్థితికిన్.

ఆంజనేయుడు తన శరీరాన్ని అపరిమితంగా ఆకాశం అంటుకొనే విధంగా పెంచారు.

చుక్కలు తలపూవులుగా ఉన్నాయని మొల్ల ఉత్ప్రేక్షించి అలంకారిక వైభవంతో పాఠకులకు ఆహ్లాదం కలిగించారు. సీత హనుమంతుని మహోన్నత రూపంచూసి సంతోషంతో విశ్వసించి తన శిరోరత్నాన్ని శ్రీరామునకు ఇచ్చేందుకు కానుకగా సమర్పించింది.

వర్ణనా నైపుణ్యం : శ్రీరాముని వర్ణించిన విధంగా లంకలో సీత దైవ్యస్థితిని సహజసిద్ధంగా మొల్ల వర్ణించింది. సీత, శ్రీరాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు వంటిషయాన్ని చెప్పాలి. మొల్ల పాత్రోచిత్యంతో ఈ పద్యాన్ని క్రియతో ప్రారంభించి

ఉన్నాండు లెన్స రాఘవుఁ దున్నాండిదె కవులఁ గూడి యురుగతి రానై యున్నాఁడు
నిన్ను ◌ఁగ్ని వో నున్నాం.ది నిజము నమ్ము ముర్వీతనయా !

అన్న పద్యంలో 'ఉన్నాడు' అనే క్రియను నాల్గుపాదాల్లో ప్రయోగించి అద్భుతమైన శైలీవిన్యాసాన్ని సాధించింది.

సీత హనుమంతునితో తనకు నమ్మకం కలిగించేందుకు రాముడే రీతివాడో వివరించమని అడిగింది. అప్పుడు శ్రీరాముని రూపురేఖా విలాసాలను హనుమంతుని నోట చెప్పించే సందర్భంలో నీలమేఘచ్ఛాయఁ బోలు దేహమువాఁడు. ధవళాబ్జపత్ర నేత్రములవాఁడు కంబుసన్నిభమైన కంఠంబు గలవాఁడు. బాగైనయట్టి గుల్ఫములవాఁడు.

..............